www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -267 గురువారం12 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disitrcts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరగాలి

## ఉత్తమ అసెంబ్లీ పర్సన్ అవార్డు పరిశీలిస్తాం - స్పీకర్ గడ్డం ప్రసాద్

- పీఏ, పీఆర్‌ఓల వల్లే ప్రజలతో పెరుగుతున్న దూరం
- ప్రజలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడాలి
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- శాసనసభ ఏ ఒక్కరిదో కాదు
- 57 మంది కొత్తవారు
- శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి: అర్థవంతమైన చర్చలతో శాసనసభ, మండలి సమావేశాలు జరగాలని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో శాసన సభ, మండలి సభ్యులకు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ మాదిరిగా ఉత్తమ అసెంబ్లీ పర్సన్ అవార్డు పరిశీలన చేస్తామని వెల్లడించారు. గతంలో ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వెంకయ్యనాయుడు వంటి గొప్ప వ్యక్తులు బాగా మాట్లాడి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. గతంలో శాసనసభ సమావేశాలు ఉంటే సినిమా రిలీజ్ వాయిదా వేసుకునేవారన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టసభలది క్రియాశీల పాత్ర అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలను రూపొందించాల్సిన బాధ్యత శాసన సభ్యులపై ఉంటుందన్నారు.

మిగతా 2లో.

# ఐపీసీ సెక్షన్ 498ఏ చట్టంతో కక్ష సాధింపు

- వేధింపుల నుంచి రక్షణ కోసం చేసిన చట్టాన్ని కక్ష సాధింపు కోసం ఉపయోగిస్తున్నారు: సుప్రీంకోర్టు
- భర్త, భర్త కుటుంబంపై కక్ష సాధించేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపాటు
- ఓ కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు తీరును తప్పుబట్టిన సుప్రీం



హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి: అత్తవారింట్లో భర్త, భర్త కుటుంబ సభ్యుల వేధింపుల నుంచి మహిళలకు రక్షణ కల్పించడం కోసం ఉద్దేశించిన చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నారంటూ సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భర్తపై, భర్త కుటుంబంపై వ్యక్తిగత కక్ష సాధించడం కోసం 498 ఏ సెక్షన్ కింద తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడింది. పోలీసులు, యంత్రాంగం ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యక్తిగత కక్ష సాధింపులకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొంది. ఈమేరకు తెలంగాణకు సంబంధించిన ఓ కేసు విచారణలో భారత అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. వివాహాన్ని రద్దు చేయాలంటూ తాను కోర్టుకెక్కితే భార్య తనపై వేధింపుల కేసు పెట్టిందని, తప్పుడు ఉద్దేశంతో కక్ష సాధింపు కోసం పెట్టిన ఈ కేసును కొట్టేయాలని తెలంగాణ వ్యక్తి సుప్రీంను ఆశ్రయించారు. తెలంగాణ హైకోర్టు తన పిటిషన్ ను కొట్టేయడంతో సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ల ధర్మాసనం.. తెలంగాణ హైకోర్టు తీరును తప్పుబట్టిందిమిగతాది 2లో...

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

- రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ
- తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే
- బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ఆగ్రహం



హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు.

మిగతా 2లో.

# ఉత్తమ పంచాయతీగా చిల్లపల్లి

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన కలెక్టర్

2లో.



# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు


తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం

కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు



హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి: ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# మోహన్ బాబు బేషరుతుగా క్షమాపణ చెప్పాలి



మోహన్ బాబు మీడియాపై దాడి..మోహన్‌బాబు, విష్ణు, మంచు మనోజ్‌కు పోలీసుల నోటీసులు

దాడిని నిరసిస్తూ జర్నలిస్టుల ఆందోళన డిమండ్ చేసిన టీవీ9 రజినీకాంత్

2లో.

## తెలంగాణ సచివాలయంలో

# ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్



హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి: తెలంగాణ సచివాలయంలో రేపటి నుంచి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. డిసెంబరు 12వ తేదీ నుంచి రాష్ట్ర సచివాలయంలో ఈ నిబంధన అమలు చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం వర్తిస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తిస్తుందని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో అర్ధవంతమైన చర్చలు జరగాలి

## ఉత్తమ అసెంబ్లీ పర్సన్ అవార్డు పరిశీలిస్తాం - స్పీకర్ గడ్డం ప్రసాద్

(మొదటి పేజీ తరువాయి)

శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటరీయన్ మాదిరిగా ఉత్తమ అసెంబ్లీ పర్సన్ అవార్డు పరిశీలన చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ వెల్లడించారు. బుధవారం నుంచి రెండు రోజులపాటు ఎంసీహెచ్ఆర్డీలో శాసన సభ, మండలి సభ్యుల ఓరియెంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. గతంలో ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వెంకయ్యనాయుడు వంటి గొప్ప వ్యక్తులు బాగా మాట్లాడి మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. చట్టాలను రూపొందించే హక్కు శాసన సభ్యులకు ఉంటుందన్నారు. గతంలో శాసనసభ సమావేశాలు ఉంటే ప్రజలు చూడరని సినిమా రిలీజ్ వాయిదా వేసుకునేవారని చెప్పారు. మళ్లీ అలాంటి అర్ధవంతమైన చర్చలతో కూడిన సమావేశాలు జరుగాలని ఆకాంక్షించారు.



### పీఏ, పీఆర్వోలే కారణం

ప్రజాప్రతినిధులకు..ప్రజలకు మధ్య దూరం పెరగడానికి, ఎన్నికల్లో ఓడిపోవడానికి వాళ్ల పీఏలు, పీఆర్వో లు ప్రధాన కారణమవుతున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాట్లాడేందుకు ప్రజలు లేక ఎవరైనా ఫోన్ చేస్తే పీఏలు, పీఆర్వోలు దురుసుగా మాట్లాడతారని, తద్వారా వారిపై కోపం ప్రజాప్రతినిధులపై కోపంగా మారిపోతుందని చెప్పారు. గన్ మెన్‌లతో కూడా ప్రజల్లో కొంత వ్యతిరేకత వస్తోందన్నారు.

### ప్రజలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడాలి

ప్రజాప్రతినిధులే ప్రజలతో ఫోన్ లో టచ్ లో ఉండాలని గుత్తా సూచించారు. ప్రస్తుత రాజకీయాలను చూస్తే ఆవేదన కలుగుతోందన్నారు. గాలివాటం రాజకీయాలు మొదలయ్యాక కొత్త ఎమ్మెల్యేలే సభలోకి వస్తున్నారన్నారు. ఎన్నికలు ఖరీదైనవిగా మారిపోయాయన్నారు. తాము సభాపతిగా ఉన్నా సభ ఎన్ని రోజులు నడపాలనే నిర్ణయం ప్రభుత్వానిదేనని, ప్రభుత్వం ఎక్కువ రోజులు సభ నిర్వహించాలనుకుంటే ఎక్కువ రోజులు నడుస్తుందంటూ చెప్పారు.

### శాసనసభ ఏ ఒక్కరిదో కాదు : మంత్రి శ్రీధర్‌బాబు

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ శాసనసభ ఏ ఒక్కరిదో కాదని%ా% ఈ ట్రైనింగ్ సెషన్స్‌కు అందరికీ ఆహ్వానం పంపామని తెలిపారు. శాసనసభ అందరికీ అని కాంగ్రెస్, బీఆర్ఎస్‌దో వేరే ఇంకా ఎవరిదో కాదని చెప్పారు. పాత రోజుల్లో సిద్ధాంతపరంగా భేదాభిప్రాయాలు ఉన్నా సభలో ఎవరి పాత్ర వారు పోషించారన్నారు.

### 57 మంది కొత్తవారు

మొదటిసారి ఎన్నికైన శాసనసభ్యులు 57 మంది ఉన్నారని, వారికి సీనియర్ సభ్యులు ఆదర్శంగా ఉండాలని మంత్రి శ్రీధర్ అన్నారు. తాను మొదటిసారి ఎన్నికైనప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉందని, ఎప్పుడు మాట్లాడే అవకాశం దొరుకుతుందా అని ఎదురుచూసేవాళ్లమన్నారు. తాను నాలుగోసారి సభలో ఉన్నప్పుడు పీఏసీ ప్రతిపక్షానికి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు అందరూ శాసనసభకు హాజరయ్యే సాంప్రదాయం కొనసాగించాలని, ఎమ్మెల్యేగా గెలిచి సభ రాకుండా దూరంగా ఉండటం రాజ్యాంగ విలువలను అవహేళన చేయడమేనన్నారు.

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని... అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు.

బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.

# ఐపీసీ సెక్షన్ 498ఏ చట్టంతో కక్ష సాధింపు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత కక్ష సాధింపు కోసమే పెట్టిందని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ కేసు కొట్టేయడానికి నిరాకరించడం తప్పిదమని వ్యాఖ్యానించింది.ఐపీసీ సెక్షన్ 498 ఏ లేదా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్ 86ను భర్త తరపువాళ్లపై కక్ష సాధించేందుకు భార్య ఓ ఆయుధంగా మార్చుకుంటోందని విమర్శించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి కేసులు పెరుగుతుండడంపై సుప్రీం బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. నిరాధార ఆరోపణలతో అమాయకులను కేసుల్లో ఇరికిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా చేసే ఇలాంటి ఫిర్యాదుల ఆధారంగా భర్తను, భర్త కుటుంబ సభ్యులను ప్రాసిక్యూట్ చేయడం తగదని, ఈ తరహా ఫిర్యాదుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసు యంత్రాంగానికి సుప్రీంకోర్టు సూచించింది.

### ఏమిటీ ఐపీసీ సెక్షన్ 498 ఏ..

భర్త, భర్త కుటుంబ సభ్యులు వేధింపులకు పాల్పడిన సందర్భాలలో భార్యకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించినదే ఐపీసీ సెక్షన్ 498 ఏ లేదా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్ 86.. ఈ సెక్షన్ ప్రకారం.. వరకట్నం కోసం, అదనపు కట్నం కోసం లేదా మరేదైనా కారణంతోనో భార్యలపై భర్త, భర్త కుటుంబ సభ్యులు శారీరక, మానసిక వేధింపులకు పాల్పడితే ఐపీసీ 498 ఏ, బీఎన్ఎస్ 86 ప్రకారం కేసు నమోదు చేయవచ్చు. ఈ కేసుల్లో దోషిగా తేలితే భర్త, భర్త కుటుంబ సభ్యులకు మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఈ సెక్షన్ కింద నమోదు చేసిన కేసుల్లో బెయిల్ పొందే వీలులేదు. ఇది నాన్ బెయిలబుల్ కేసు.

# ఏటీఎంలో పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా...

## చందాదారులకు అందుబాటులోకి మరింత సులభతర విధానం

హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి:

ఈపీఎఫ్‌వో చందాదారులకు గుడ్‌న్యూస్! పీఎఫ్ ఖాతాలోని నగదును మరింత సులభంగా ఏటీఎం వద్ద విత్‌డ్రా చేసుకునే విధానం అందుబాటులోకి రాబోతోంది. ఈ మేరకు కార్మిక శాఖ సెక్రటరీ సుమితా దావ్రా బుధవారం కీలకమైన ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి ఈపీఎఫ్‌వో చందాదారులు తమ పీఎఫ్ ఫండ్‌ను నేరుగా ఏటీఎంల నుంచి ఉపసంహరించుకోవచ్చని వెల్లడించారు. క్లెయిమ్‌లను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఈ క్రమంలో విత్‌డ్రా ప్రక్రియను మరింత సులభతరంగా, వేగవంతంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఆమె తెలిపారు. ఒక క్లెయిమ్‌దారు, లబ్ధిదారుడు లేదా బీమా కలిగివున్న




వ్యక్తి చిన్నపాటి ప్రక్రియ ద్వారా ఏటీఎంల వద్ద సౌకర్యవంతంగా క్లెయిమ్‌లను పొందవచ్చని వివరించారు.దేశంలో పెద్ద సంఖ్యలో ఉన్న శ్రామికశక్తికి అందాల్సిన సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఈపీఎఫ్‌వో ఐటీ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రతి రెండు మూడు నెలలకోసారి అప్‌డేట్ చేస్తుంటామని, జనవరి 2025 నాటికి ఒక పెద్ద అప్‌డేట్ వస్తుందని సుమితా దావ్రా విశ్వాసం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు సామాజిక భద్రతా ప్రయోజనాలను విస్తరించే ప్రణాళికలపై ప్రశ్నించగా... పురోగతి దశలో ఉన్నాయని అన్నారు. ప్రణాళికలకు సంబంధించిన వివరాలను పేర్కొనలేదు. అయితే హెల్త్ కవరేజ్, ప్రావిడెంట్ ఫండ్స్, వైకల్యం కలిగిన సమయంలో ఆర్థిక సహాయం వంటి ప్రయోజనాలు ఉండవచ్చనే అంచనాలు ఉన్నాయి. మరోవైపు, దేశంలో నిరుద్యోగ రేటు తగ్గిందని సుమితా దావ్రా తెలిపారు. 2017లో 6 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు ప్రస్తుతం 3.2 శాతానికి తగ్గిందని ఆమె వెల్లడించారు. ఉద్యోగుల సంఖ్య పెరుగుతోందన్నారు. కాగా ఈపీఎఫ్‌వోకు మొత్తం 7 కోట్ల మందికి పైగా చందాదారులు ఉన్నారు.

# ఉత్తమ పంచాయతీగా చిల్లపల్లి

పెద్దపల్లి /హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి:

మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించారు. ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు.

2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వశక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నాకు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామం ఎంపికైంది.ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 65 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, డిఆర్డిఓ రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డిపిఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## మోహన్ బాబు మీడియాపై దాడి..మోహన్‌బాబు, విష్ణు, మంచు మనోజ్‌కు పోలీసుల నోటీసులు

## దాడిని నిరసిస్తూ జర్నలిస్టుల ఆందోళన డిమండ్ చేసిన టీవీ9 రజినీకాంత్

హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి:

మంచు మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు మోహన్ బాబు, మనోజ్, విష్ణు లైసెన్స్ తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈరోజు ఉదయం 10.30గంటలకు విచారణకు హజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మంచు ఫ్యామిలీలోని గొడవను కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియాపై మోహన్ బాబు దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో టీవీ9 ప్రతినిధి రంజిత్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కంటికి, చెవికి మధ్య మూడు చోట్ల జైగోమాటిక్ ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారు. టీవీ9 మీడియా ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన అనంతరం అక్కడి నుంచి మోహన్ బాబు, విష్ణు వెళ్లిపోయారు. ప్రస్తుతం మంచు మనోజ్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటిలోనే ఉన్నారు. మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే మోహన్ బాబు, మంచు విష్ణు, మంచు మనోజ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు.మీడియాపై మోహన్ బాబు దాడి చేసిన ఘటనపై పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. ఈ క్రమంలోనే మోహన్‌బాబు బౌన్సర్లను బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే మోహన్‌బాబు, విష్ణు గన్‌లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు మంచు మోహన్ బాబు, విష్ణు నుంచి తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బుధవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు హాజరుకావాలని రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే మోహన్ బాబు నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. జర్నలిస్టుపై దాడికి దిగడంతో మోహన్ బాబుకు వ్యతిరేకంగా పలువురు జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. మీడియాపై దాడికి నిరసనగా ఆయన ఇంటి వద్ద బైఠాయించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు మోహన్ బాబు ఆసుపత్రిలో చేరారు. గచ్చిబౌలిలోని కాంటినెంటర్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆయనకు చికిత్స అందిస్తున్నట్ల సమాచారం. ఆయన వెంట పెద్ద కుమారుడు విష్ణు ఉన్నారు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండిస్తూ హైదరాబాద్ ఫిల్మ్ చాంబర్ దగ్గర జర్నలిస్ట్ సంఘాలు ఆందోళనకు దిగాయి. సీనియర్ జర్నలిస్ట్‌లు, జర్నలిస్ట్ సంఘాల నాయకులంతా ఫిల్మ్ చాంబర్ దగ్గర బైఠాయించి నిరసన తెలిపారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ ముందు నిరసన తెలిపారు జర్నలిస్టులు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై దాడిని ఖండిస్తూ ఆందోళన నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు టీవీ9 ఉద్యోగులు. ఈ నిరసనలో పాల్గొన్న టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్.. మోహన్ బాబు ప్రవర్తనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 70 ఏళ్లు పైబడిన వ్యక్తి.. ఇంత జీవితం చూసిన వ్యక్తి నుంచి ఈ ప్రవర్తన ఊహించలేదన్నారు. గతంలో కూడా మంచు ఫ్యామిలీ ఇలా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని.. అప్పటిలానే ఇప్పుడు కూడా పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు రజినీకాంత్. మీడియా కెమెరాలు, మైకులు.. ప్రజలు గొంతకను చూపించే, వినిపించే సాధనాలు అని.. వాటినే వినియోగించి జర్నలిస్టులపై దాడి చేయడం దారుణమన్నారు. గాయపడిన టీవీ9 కుటుంబ సభ్యుడు రంజిత్‌కు సర్జరీ జరుగుతుందని.. అతనికి నెల రోజులు పాటు తిండి తినే ఆస్కారం కూడా లేదన్నారు. పైప్ వేసి ఆహారం అందించాల్సి



ఉంటుందన్నారు. రంజిత్‌కు టీవీ9 కుటుంబం మొత్తం అండగా ఉంటుందన్నారు. దాడి సమయంలో మోహన్ బాబు ప్రవర్తనను చూస్తే.. కక్ష పెట్టుకుని కసితీరా కొట్టినట్లుందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సీరియస్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు టీవీ9 మేనేజర్ ఎడిటర్ రజినీకాంత్. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా చట్టం తీసుకురావాలని కోరారు. కాగా మోహన్ బాబు హెల్త్ అప్డేట్ విడుదల చేసిన తర్వాత మంచు విష్ణు తాజాగా ప్రెస్ మీట్ పెట్టారు. ఈ క్రమంలోనే మీడియాపై దాడి ఘటనను ఇంకా సెన్సేషన్ చెయ్యొద్దని క్షణికావేశంలో మాత్రమే ఆ ఘటన జరిగిందని అన్నారు. మీడియాతో విష్ణు మాట్లాడుతూ.. “మాది ఉమ్మడి కుటుంబం. మేము కలిసిమెలసి ఉంటామని అనుకున్నాను.. కానీ దురదృష్టవశాత్తూ ఇలా జరిగింది. మేము మళ్లీ తిరిగి కలుస్తామని ఆశిస్తున్నాను. మా నాన్న చేసిన తప్పు మమ్మల్ని అతిగా విపరీతంగా ప్రేమించడం. ప్రతీ కుటుంబంలోనూ ఇలాంటి గొడవలు ఉంటాయి. కాబట్టి, ఈ విషయాన్ని సెన్సేషన్ చేయ్యొద్దు. ప్రజలలో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకెళ్లడం కరెక్టే కానీ కొంతమంది హద్దులు మీరి వ్యవహరిస్తున్నారు. మీడియాపై దాడి అనేది కేవలం క్షణికావేశంలో జరిగింది. మా నాన్న ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదు. ఈ జరిగిన ఘర్షణలో నాన్నకు గాయాలయ్యాయి. కన్నప్ప సినిమా కోసం పోస్ట్ ప్రొడక్షన్ కోసం లాస్ ఏంజెల్స్ లో ఉన్నప్పుడు ఇంట్లో జరుగుతున్నాయని నాకు ఫోన్ వచ్చింది. అన్నీ అక్కడే వదిలేసి వచ్చేశాను. నిన్న ఉదయాన్నే వచ్చాను. ఏం జరుగుతుందో అర్థంకాలేదు. వినయ్ నాకు ఒక అన్న లాంటి వాడు. పోలీసులు మాకు నోటీసులు ముందు ఇవ్వక ముందు ప్రెస్ కు రిలీజ్ చేస్తున్నారు. కమిషనర్ ముందు హాజరవుతాను. నిన్న జరిగిన గొడవలో ఓ రిపోర్టర్ కు గాయాలయ్యాయి. అది దురదృష్టకరం. ఆయన ముందు నమస్కారం పెడుతూ ముందుకు వచ్చారు. కానీ ఆ హీట్ మూమెంట్ లో అలా జరిగింది. ఉద్దేశపూర్వకంగా మేము చేయలేదు ” అని అంటూ తన తండ్రి తప్పేం లేదన్నట్లుగా మాట్లాడారు. మంచు విష్ణు మాటలపై జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి. నిన్న మీడియా ప్రతినిధులపై జరిగిన దాడిపై మీడియాకు క్షమాపణ చెప్పకుండానే వెళ్లిపోయారు. దీంతో విష్ణు తీరుపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మోహన్‌బాబు ఉన్మాదంతోనే దాడి చేశారని.. మైక్ తీసుకుని కసితీరా దాడి చేయడం చిన్న ఘటనా..? కవరేజ్‌కి వెళ్లిన మీడియాపై దాడి చేసి సమర్థించుకుంటారా..? అంటూ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. మంచు మోహన్‌బాబు, విష్ణు తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మీడియా ప్రతినిధులపై దాడిని సెన్సేషన్ చెయ్యొద్దని విష్ణు ఉచిత సలహా ఇవ్వడంపై సీరియస్ అవుతున్నారు జర్నలిస్టులు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం స్పందించి యాక్షన్ తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. హీరో మంచు మనోజ్‌పై దాడి కేసులో విష్ణు ప్రధాన అనుచరుడు కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. 3 రోజుల క్రితం తనపై దాడి చేశారని నటుడు మనోజ్ పహాడీషరీఫ్ పోలీసులకు కంప్లైంట్? చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం ఈ అరెస్ట్ చేశారు. జల్‌పల్లిలో తనపై దాడి చేయడమే కాకుండా సీసీటీవీ ఫుటేజ్‌ను మాయం చేశారన్న మనోజ్ కంప్లైంట్? మేరకు మోహన్‌బాబు మేనేజర్ కిరణ్, విజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లుగా సమాచారం. ఇదే కేసులో నలుగురు మోహన్ బాబు సెక్యూరిటీ సిబ్బంది కూడా ఉన్నట్లు సమాచారం.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం12 డిసెంబర్ 2024

# ఆడపడుచులకు అండగా నిలుస్తాం..

సంక్రాంతికి సన్నబియ్యం.. త్వరలోనే డబుల్ బెడ్ రుములు పంపిణీ చేస్తాం..

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

ఫరూక్ నగర్ మండలంలో రూ. 24లక్షల 24,500 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఎంత ఖర్చైనా వెనకాడకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం ఫరూక్ నగర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, స్థానిక ఎంపీడీవో బన్సీలాల్, తహసిల్దార్ పార్థసారథి,ఉప తహసిల్దార్ ఆనంద్ సింగ్ తదితర అధికారులు సిబ్బంది హాజరైన కార్యక్రమంలో 125 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద 24 లక్షల 14,500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఇందులో షాదీ ముబారక్ 27 మంది లబ్ధిదారులు,98 మంది లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి కింద చెక్కులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,500 రూపాయలకు సిలిండర్,ఇంకా ఎన్నెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. సంక్రాంతికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా త్వరలోనే అందజేస్తామని సూచనప్రాయంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి బాలరాజు గౌడ్, నేతలు చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం,శ్రీనివాస్ యాదవ్,ముబారక్ అలీ ఖాన్,ఖదీర్,గంగ మోని సత్తయ్య, దిలీప్, మల్లేష్, యదయ్య,బాల గంగాధర్ తిలక్, జంగారి రవి,దిలీప్, సింగారం సుదర్శన్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకుడు దొర అరుణ్ ఫిర్యాదు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ మండలంలోని 25/1 సర్వే నంబర్లో ఉన్న 4.1ఎకరాల ప్రభుత్వ భూమి మీద అక్రమంగా నర్సరీ పేరుతో ఆక్రమణలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి నకిలీ పత్రాలను తయారు చేసి హైకోర్టులో సమర్పించినట్లు తెలిసింది.ఈ అంశంపై దొర అరుణ్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) కి ఫిర్యాదు చేశారు.ఆయా ఆక్రమణలను వెంటనే తొలగించి,ప్రభుత్వ భూమిని పునరుద్ధరించి,ప్రజల ఉపయోగానికి అందుబాటులో ఉంచాలని కోరారు.ఇది ప్రభుత్వ ఆస్తి కావున, తక్షణ చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకుడు గట్టిగా డిమాండ్ చేశారు.

## అరుణోదయ 50 వసంతాల సభలను జయప్రదం చేయండి..

అరుణోదయ జాతీయ అధ్యక్షులు విమలక్క..

అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాటం చేస్తుంది అరుణోదయ:దరువు అంజన్న..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
సమ సమాజ స్థాపన కోసం గత యాభై సంవత్సరాల నుండి అరుణోదయ ఎనలేని పోరాటం చేస్తుందని, ప్రాచ్చాతికరణను, కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ అనుదినం ఆటపాటల ద్వారా జనాన్ని మేల్కొల్పుతోందని అరుణోదయ సంస్కృతి సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. ఈనెల 14, 15 తేదీలలో హైదరాబాదులో జరిగే అరుణోదయ 50 వసంతాల సభలను విజయవంతం చేయాలని కోరారు.ఓయూ జేఏసీ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ పాత్ర ఎంతో గొప్పదని తెలంగాణ పల్లె పల్లెలో తిరిగి ప్రతి గడపగడపను తాకి ప్రజా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపిన ఘనత అరుణోదయ దని కొనియాడారు.ఈ సందర్భంగా గాజులరామారంలో కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ మల్సూర్,రమేష్ పోతుల,ప్రజా సంఘాల నుండి శ్రావణి శ్రీనివాస్,సునీత, సూర్యనారాయణ, అర్చన,పాత్రికేయులు శ్రావణ్,బాలరాజ్, సాయిరాజ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తీగాపూర్ గ్రామంలో దేవత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం..

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీగాపూర్ గ్రామస్తులు.. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం..

అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేస్తున్న షాద్ నగర్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి..





ప్రజావినికిడి,(నందిగామ):
మానవ కళ్యాణం కోసం, కళ్యాణహితార్థం దివి నుంచి భువికి దేవతలు దిగివచ్చిన దేవభూమి మన భరతజాతి. ద్వాపర త్రేతా యుగాలలో భరతజాతిలో ధర్మము నాలుగు పాదాల మీద నడుస్తూ ఉండేది. కలియుగంలో ధర్మం ఒకటే పాదం మీద నిలబడి ఉందని పెద్దలంటూ ఉంటారు. మనం ధర్మాన్ని కాపాడాలంటే నూతన దేవాలయాల నిర్మాణం,లేదా దేవాలయాల పునః నిర్మాణం,దేవత విగ్రహాల ప్రతిష్ట, ప్రతినిత్యము నిత్య కైంకర్య పూజలు వేదమంత్రాలతో జరపడం వలన ధర్మ అభివృద్ధి జరుగుతుంది. మనము ధర్మాన్ని కాపాడితే,ఆ ధర్మమే మనం కాపాడుతుందని నానుడికి బుధవారం రోజు తీగాపూర్ గ్రామస్తులు శ్రీకారం చుట్టారు.తీగాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ ఆశీస్సులతో శ్రీ సీతారామచంద్ర పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయ,నవగ్రహ ధ్వజ శిఖర ద్వారపాలక భక్తాంజనేయ స్వామి గణపతి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం గత మూడు రోజులుగా జరుగుచుండగా ఆ కార్యక్రమానికి బుధవారం రోజు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు ఎమ్మెల్సీ ని సాదరంగా ఆహ్వానించి సత్కరించగా, అపారమైన భక్తితో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీని వేద పండితులు ఆశీర్వదించి మరింత అత్యున్నత స్థాయిలో పదవులు పొందాలని ఆశీర్వదించారు.ఈ ప్రతిష్ట కార్యక్రమంలో మూడు రోజుల నుండి న్యాయవాద బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు,సీనియర్ న్యాయవాది బీరంగూడ జగన్మోహన్ రెడ్డి దేవి దేవతలపై అపారమైన నమ్మకం విశ్వాసము ఉంచి ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు జగన్మోహన్ రెడ్డిని అన్నదాత సుఖీభవ అంటూ దీవించారు.తీగాపూర్ లో జరుగుతున్న దేవి దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత అద్భుతంగా ఉందని అక్కడకు విచ్చేసిన భక్తులు సంతోషిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భక్తజన సందోహంతో పాటు తీగాపూర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్సాహంగా..సీఎం కప్ క్రీడలు..

క్రీడలతోనే మానసిక ఉల్లాస ఉత్సాహం..

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలి..

చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన

బీజేఎంసీ మేయర్ ఎం.లతా ప్రేమ్ గౌడ్.. నార్సింగి చైర్మన్ నాగపూర్ణ..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): డిసెంబర్ 11,నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని బీజేఎంసీ మేయర్ ఎం లతా ప్రేమ్ గౌడ్,నార్సింగి చైర్మన్ నాగపూర్ణ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ లోని డాన్ బాస్కో స్కూల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 అనే రాష్ట్రవ్యాప్త క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. క్రీడలతోనే శారీరిక మానసిక విలాస ఉత్సాహం కలుగుతుందన్నారు. క్రీడల వలన అట్టడుగు స్థాయిలో ప్రతిభను పెంపొందించడం, రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్న మంచి కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర,ఎంఈఓ, వివిధ స్కూల్ విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న

:బైండ్ల భవనీయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో ఎస్సి వర్గీకరణ ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సందర్భంగా ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని కలిసి బైండ్ల కులాన్ని సామజికంగా, ఆర్థికంగా,విద్య, ఉద్యోగ,ఉపాధి అదేవిధంగా రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ అలాగే జిల్లా కమిటీ సభ్యులతో కలసి రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కమిషన్ తో మాట్లాడుతూ, 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19000 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారాని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించి,ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని అన్నారు. బైండ్ల పూజారులు గ్రామదేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తారని తెలియయజేస్తూ కమిషన్ ముందు జమిడిక అదేవిధంగా సుతి వాయిద్యాలతో ఏర్పుల ఎల్లయ్య బృందం చేత కళా ప్రదర్శన ఇప్పించారు. కమిషన్ ఆ కళా ప్రదర్శనను నిషితంగా పరిశీలించి వీడియో రికార్డు చేసుకొని ప్రభుత్వ నివేదికలో పొందుపరుస్తమన్నారుఏకసారుప్యత కలిగిన సమూహలైన గ్రామదేవతల పూజారులు బైండ్ల, పంబాల,కొలుపుల, ద్యావతి,అసాదుల అలాగే పోతారాజులను ఎస్సి-ఏ జాబితాలో చేర్చి 7% శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ ని విజ్ఞప్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులు ఏర్పుల గాలయ్య, కార్యదర్శి ఇంద్రపల్లి సంజీవ,కోశాధికారి ముప్పాళ్ల సుధాకర్ జిల్లా నాయకులు నందిగామ శ్రవణ్,ఇంద్రపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బ్యాంకు విధానాలు అనుసరించడం వల్లే భారతదేశం ఇంకా వెనుకబడి ఉంటుంది..

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరుగుతున్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐటీయూసీ రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్ ముఖ్యతితీగా హాజరై ప్రసంగించారు. బుధవారం నాడు ప్రపంచీకరణ దాని దుష్ఫలితాలు పై సింగు నర్సింగరావు,కమ్యూనిస్టు ప్రణాళిక పై పానుగంటి పర్వతాలు బోధించడం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచంలో ఒక వైపు పెట్టుబడిదారి వ్యవస్థ మరో వైపు సోషలిస్టు వ్యవస్థ ఉన్న సందర్భంలో అప్పుడే స్వాతంత్రం పొందిన భారతదేశం లాంటి దేశాలు మూడవ ప్రపంచ దేశాలుగా ఉండి వారికి సోషలిస్టు దేశాలు ఆండగా నిలిచి అనేక ప్రభుత్వ రంగా వ్యవస్థలను ప్రజల అవసరార్థం నెలకొల్పడానికి సహాయంఅందించడంజరిగిందన్నరు.ఇలా అనేక దేశాలు రష్యా సహకారంతో నడుస్తున్న సందర్భంలో అమెరికా నాయకత్వంలోని ప్రపంచ బ్యాంకు ఏదైనా దేశానికి ఆర్థిక అవసరం కావాలంటే కొన్ని షరత్తులతో సహాయం చెయ్యడం జరిగిందని,రష్యా తన ప్రభావం కోల్పోయి, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రపంచ బ్యాంకు పైన ఆధారపడటం వల్లే నేడు ప్రభుత్వ రంగా వ్యవస్థలు ప్రైవేటెపరం అయ్యి పెట్టుబడిదారులు లాభం పొందటం,ప్రజలు గత పోరాటాల వల్ల కలిగి ఉన్న కనీస వేతనం,8 గంటల పనిదినాలు,ఉద్యోగ భద్రత,మద్దతు ధర లాంటి అనేక హక్కులనుకోల్పోవడం జరిగిందన్నారు.పెట్టుబడిదారులకెమొ లాభాలు-పని చేసే కార్మికులేమో కష్టాలు పడటానికి గల కారణం ప్రపంచికరణ, ప్రైవేతికరణ వల్లేనని నేడు అధికారంలో ఉన్న బీజేపీ,గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్,అధికారంలొ ఉన్న బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ,వారికి అనేక సౌకర్యాలు కల్పిస్తాయని,పేద ప్రజలకు మాత్రం ఎలాంటి సదుపాయం కల్పించవని అది నేడు మన కండ్ల ముందు కనిపిస్తుందని కావున వీటికి సమాధానం కేవలం కమ్యూనిస్టు వ్యవస్థనేని,పెట్టుబడిదారి వ్యవస్థ అంతం అయ్యి సోషలిస్టు వ్యవస్థ వచ్చి చివరగా కమ్యూనిస్టు వ్యవస్థ రాక తప్పదని కార్లమర్క్స్ యెంగెల్స్ 1857లొనె కమ్యూనిస్టు ప్రణాళిక ద్వారా శాస్త్రీయంగా వివరించారని దాని కోసం కార్మికులు సిద్ధం కావాలని కోరారు.నేడు పెట్టుబడిదారులు,మ రౌడీలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవడం వల్ల వాళ్లు ప్రజల కోసం,కార్మికుల కోసం ఏమిచేయ్యరని,కార్మికుల బాధలు,కష్టాలు కార్మికులకే తెలుస్తుందని కావున కార్మికరాజ్యం ఏర్పాటు కోసం ఏఐటీయూసీ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని ఆ రాజ్యం కోసం కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ ముఖ్యతితీగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి ప్రిన్సిపల్ గా వ్యవహరించగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఏసురత్నం,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామస్వామి,మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,అధ్యక్షుడు హరినాథ్,ఏఐటీయూసీ నాయకులు పరమేష్, కృష్ణమూర్తి,శ్రీనివాస్,కృష్ణ,వెంకటరమణ,బాలాజీ,కవ ంలమ్మ, నిర్మల,దావీద,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు భాస్కర్,సహాయ్ కార్యదర్శి దుర్గయ్య, సామెల్, నర్సింహరెడ్డి, యాదగిరి,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ భృంగి శిరీష్ కుమార్ కు జీవిత సాఫల్య పురస్కారం..




### సీనియర్ సిటిజన్ డైరెక్టర్ ఐఏఎస్ రాధా హాజరు

ప్రజావినికిడి,(హైదరాబాద్):తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో తొమ్మిదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సిటిజన్ డైరెక్టర్ ఐఏఎస్ రాధా హాజరయ్యారు. సీనియర్ సిటిజన్స్ కు నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను డాక్టర్ బృంగి శిరీష్ కుమార్ ని ఉత్తమ సేవా జీవిత సాఫల్య పురస్కారాన్ని కమిటీ తరపున ముఖ్య అతిథులు ఐ ఏఎస్ రాధ అంద చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు ట్రెజరర్ సత్యనారాయణ చౌదరి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ నియోజకవర్గం లో వివిధ వివాహ మహోత్సవాలలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలో లీగల్ సెల్ అడ్వకేట్ శ్యాంసుందర్ కుమారుడి వివాహ మహోత్సవంలో అదేవిధంగా మల్లేష్ ముదిరాజ్ కూతురు వివాహ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబాయ్య పాల్గొని ఆశీర్వదించారు. వారితో పాటు శేరి విష్ణువర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ,హరి భూషణ్,జె.నరసింహ, మల్చలం రాము,బాల్ రెడ్డి,రంగన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక్‌మినార్ కూడలి వద్ద పెట్రోల్ బంకు వద్ద ప్రమాదం

**బంకులో పెట్రోల్ నింపడానికి వచ్చిన ట్యాంకర్ నుంచి మంటలు**

**పరుగు తీసిన స్థానికులు, పెట్రోల్ ట్యాంకర్ డ్రైవర్**

**మంటలు వ్యాపించకుండా చాకచక్యంగా వ్యవహరించిన ట్రాఫిక్ ఏసీపీ**




హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి:
హైదరాబాద్‌లోని ఓ పెట్రోల్ బంక్ వద్ద అగ్నిప్రమాదం జరిగింది. నాంపల్లిలోని ఏక్‌మినార్ కూడలి వద్ద హెచ్‌పీ పెట్రోల్ బంకులో ఆయిల్ నింపడానికి హిందూస్థాన్ పెట్రోలియం ట్యాంకర్ వచ్చింది. ఈ సమయంలో ట్యాంకర్ నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు, పెట్రోల్ ట్యాంకర్ డ్రైవర్ భయంతో అక్కడి నుంచి పరుగు తీశారు.అదే సమయంలో గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి అటు నుంచి వెళుతున్నారు. ఆమె చాకచక్యంగా మంటలు బంక్‌లో వ్యాపించకుండా ట్యాంకర్‌ను నిలువరించారు. అనంతరం వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. నాలుగు ఫైరింజన్లతో మంటలు ఆర్పారు. పెట్రోల్ బంకుకు మంటలు వ్యాపించి ఉంటే భారీ ప్రమాదం సంభవించి ఉండేదని హైదరాబాద్ అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం..

**దాడి చేసిన నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం..**

**వినతి పత్రం ఇచ్చిన టియుడబ్ల్యుజేఐజే యూ మఫీషియల్ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ పట్టణ జర్నలిస్టులు..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):
టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్డిఓ సరితకు, టియూడబ్ల్యూజేఐజేయు మఫీషియల్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ఏ పేపర్ శ్రీను వినతి పత్రం ఇచ్చారు. జర్నలిస్టుపై దాడి చేయడం హేయమైన చర్య అంటూ, సమాజంలో జరుగుతున్న అవినీతిని ధైర్యంగా బహిర్గత పరిచి ప్రజలకు న్యాయం చేసే జర్నలిస్ట్ లపై దాడి చేయడం సమంజసం కాదంటూ, పత్రికారంగం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ లభిస్తుందని,అవినీతి అధికారులను గాని, అవినీతి నాయకులను గాని ప్రజలకు బహిర్గత పరిచేది కేవలం జర్నలిస్టులేనని, జర్నలిస్టులపై దాడి చేయడం పత్రిక స్వేచ్ఛను హరించడమేనని, దాడులతో జర్నలిస్టులను భయపెట్టాలని కోవడం సహించబోమని ఇప్పటికైనా అధికారులు మేల్కొని నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని గుడిపల్లి శ్రీనివాస్ తో పాటు పట్టణ జర్నలిస్టులు కోరారు.

## మెయిన్స్ లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం**

**యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత**



హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి:
యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్?కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కదారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

## బతుకమ్మ తానే అయినప్పుడు ఆమె బతుకమ్మను ఎత్తుకుంటుందా? : అందెశ్రీ

హైదరాబాద్‌డిసెంబర్ 11,ప్రజావినికిడి:
దేవత రూపానికైతే కిరీటం ఉంటుందని, కానీ అమ్మరూపానికి ఉంటుందా? అని ప్రజావాగ్గేయకారుడు అందెశ్రీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాలో బతుకమ్మతో పాటు కిరీటం లేకపోవడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కిరీటం లేకపోవడంపై ఎన్టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో అందెశ్రీ స్పందించారు. బాసర సరస్వతీమాతను దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ తల్లికి కిరీటం ఉండాలంటే... భూమి మీద పురుడు పోసుకున్న ఏ తల్లికి కిరీటం ఉంటుందో చెప్పాలన్నారు. కిరీటాలు పెట్టుకుంటే అలాంటి అమ్మవారిని గుళ్లలో పెట్టుకొని పూజిస్తామని, కానీ మానవదేహం కలిగిన తల్లికి కిరీటం ఎందుకన్నారు. బతుకమ్మ అంటేనే తెలంగాణ తల్లి అని... కాబట్టి ఈ అమ్మ తన బతుకమ్మను తానే మోసుకుంటుందా? అని ప్రశ్నించారు. బతుకమ్మను మోసేది మనుషులు అని గుర్తించాలన్నారు.తెలంగాణ తల్లి మన అమ్మలకు ప్రతి రూపమని... మానవ రూపానికి ప్రతిరూపమని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి అలా తయారు చేయించారన్నారు.ఈ తెలంగాణ తల్లి స్వయంగా బతుకమ్మ కాబట్టి తనను తాను ఎత్తుకోలేదని, అలాగే మానవరూపం ధరించారు కాబట్టి కిరీటం అవసరం లేదని అభిప్రాయపడ్డారు. పరిపూర్ణమైన మట్టి తల్లికి... మనిషి తల్లికి... మన అమ్మరూపాలకు... మన తోబుట్టువులకు... మొత్తం తెలంగాణ తల్లి అస్థిత్వానికి... పచ్చదనానికి పట్టాభిషేకమన్నారు. ఈ తెలంగాణ తల్లి దేవత అని... అందుకే దీవిస్తున్నట్లుగా చేతిని రూపొందించారన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం

**జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం**

**హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**




అమరావతి డిసెంబర్ 11,ప్రజావినికిడి:

ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయని అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందని, మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని చంద్రబాబు అన్నారు.

గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని.. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్ , డైరెక్షన్ కలెక్టర్‌లకు తెలియజేయడం ఈసమావేశం ముఖ్య ఉద్దేశమని అన్నారు. నాశనం జరిగాక దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హార్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానని.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని, ప్రజాస్వామ్యంలో కరెప్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

**వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు..**

ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. గూగుల్ తో చేసుకున్న ఒప్పందం విశాఖలో ఎంతో అభివృద్ధికి కారణం అవుతుందన్నారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెపుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు. విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వార్కు కాకుండా స్మార్ట్ వర్కు చేయాలని కొరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖ పట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఒకటిన జీలాలు, పెన్షన్లు..

గతంలో ఒకటో తారీఖున జీతాలు రాలేదని... ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని.. నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని ప్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

**ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..**

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసి ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తోలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కు వ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పించన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట....**

అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హెూల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయాల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళ్లు, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామన్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలిన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అమరావతిని 31 వేల కోట్ల రూపాయల మేర నిధులతో నిర్మాణం చేపట్టబోతున్నామని, 2027కు పోలవరం పూర్తి చేసేందుకు గడువు నిర్దేశించుకుని ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ది ఓజి మండి రెస్టారెంట్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):డిసెంబర్ 11,

భోజన ప్రియులకు రుచికరమైన ఆహారంతో పాటు శుచి,శుభ్రతకు కేరాఫ్ " ది ఓజి మండి రెస్టారెంట్ 'అని మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో ఏర్పాటుచేసిన ది ఓజి మండి రెస్టారెంట్ ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి భోజన ప్రియులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఆర్.కె.పురం గ్రీన్ హిల్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో మంది బిర్యాని అందుబాటులోకి లేవని ఈ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అశ్విత్ రెడ్డి,వరుణ్,చైతన్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్

- గూగుల్ తో ఎంవోయు కుదుర్చుకున్న ప్రభుత్వం
- చంద్రబాబు, నారా లోకేష్ సమక్షంలో సంతకాలు
- గూగుల్ విశాఖకు రావడం గేమ్ ఛేంజర్ అన్న సీఎం
- పెద్ద ప్రాజెక్ట్ తెచ్చిన చంద్రబాబును అభినందించిన పవన్




అమరావతి,డిసెంబర్ 11,ప్రజావినికిడి:

ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖలో గూగుల్ సంస్థ తన కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఒక కార్యక్రమంలో చంద్రబాబు, నారా లోకేష్ ల సమక్షంలో ఆ కంపెనీ ప్రతినిధులు నేడు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందన్నారు.ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడంతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమమైందని చెప్పారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెబుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు.విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని కోరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖపట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందలు తెలియజేశారు. "రాష్ట్రానికి గూగుల్‌ను తీసుకువచ్చేందుకు మీరు చేసిన ప్రయత్నం అభినందనీయం. ప్రతిసారి మీరు మీ సామర్థ్యాన్ని ప్రూవ్ చేస్తూనే ఉన్నారు" అంటూ సీఎంను పవన్ పొగడ్తలతో ముంచెత్తారు. బుధవారం ఉదయం సీఎం చంద్రబాబుతో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు.

## ఏపీలో టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల...

అమరావతి డిసెంబర్ 11,ప్రజావినికిడి:

ఏపీలో పదో తరగతి, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఏపీలో 10వ తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నాయి. ఇంటర్ పరీక్షలు మార్చి 1న ప్రారంభం కానున్నాయి. టెన్త్ పరీక్షలు మార్చి 17 నుంచి మార్చి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుంచి 19 వరకు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20 వరకు జరగనున్నాయి.ఇంటర్ లో ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను ఫిబ్రవరి 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం : మంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,డిసెంబర్ 11,ప్రజావినికిడి:

కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామన్నారు. దాంట్లో కాజీపేట రైల్వే స్టేషన్ కూడా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నిధుల కేటాయింపు పెంచినట్లు మంత్రి చెప్పారు. ఆ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో 5336 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. యూపీఏ పాలన సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కూడా ఆ స్థాయిలో నిధులు రాలేదన్నారు. గతంలో తెలంగాణ, ఆంధ్రకు కలిపి కేవలం 866 కోట్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. కేవలం నిధుల కోసమే విభజన సృష్టించడం సరికాదు అని మంత్రి తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను డివిజన్‌గా డెవలప్ చేస్తున్నారా అని వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రశ్న వేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే రీడెవలప్మెంట్ ప్రాజెక్టును మోదీ సర్కారు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1300 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, చెన్నైలోని ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ స్కీమ్ కింద డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు.

# ఆశావర్కర్లను రెచ్చగొడుతున్నారు.

**ప్రతిపక్ష బీఆర్ఎస్ పై దామోదర రాజనర్సింహ ఫైర్**

**ఆశా వర్కర్లను అడ్డు పెట్టుకొని రాజకీయం చేస్తోందని ఆగ్రహం**

**ఆశా వర్కర్లు సంయమనం పాటించాలని సూచన**



హైదరాబాదండిసెంబర్ 11,ప్రజావినికిడి: :ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఆశావర్కర్లను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షం రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని చాటేలా తాము విజయోత్సవాలు నిర్వహిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు తట్టుకోలేకపోతున్నాయన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఆశా వర్కర్లను రెచ్చగొట్టారని ఆరోపించారు.

గత పదేళ్లలో ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎన్నిసార్లు నిరసనలు, ధర్నాలు చేసినా పట్టించుకోని బీఆర్ఎస్... ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి ఆశా వర్కర్ల నిరసనలే నిదర్శనమన్నారు. 2015లో వేతనాలు పెంచాలంటూ ఆశా వర్కర్లు 106 రోజులు ధర్నా చేశారని గుర్తు చేశారు. కానీ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వారి సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు.అలాంటి వారు ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారో ఆశావర్కర్లు ఆలోచించాలన్నారు. కాస్త సంయమనం పాటించాలని సూచించారు. రాజకీయంగా ప్రేరేపించే వారి ఉచ్చులో పడవద్దన్నారు. తమది ప్రజాప్రభుత్వమని, ఆశా వర్కర్ల స్వేచ్ఛను గౌరవిస్తుందన్నారు.

# అఖండ తాండవం ప్రారంభం..

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో అఖండ-2 తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన సింహ, లెజెండ్, అఖండ సూపర్ హిట్స్ అయ్యాయి. ఇప్పుడు మళ్లీ వారి కలయికలో.. నాలుగో మూవీ వస్తుండడంతో ఆడియన్స్ తోపాటు అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. అయితే అఖండ-2 తాండవం ప్రాజెక్ట్ రీసెంట్ గానే లాంఛ్ అయింది. హైదరాబాద్ లో కొద్ది రోజుల క్రితం పూజా కార్యక్రమాలు గ్రాండ్ గా జరిగాయి. ఆ వేడుకలో బాలకృష్ణ కుమార్తెలు నారా బ్రాహ్మణి, తేజస్వినితో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. ముహూర్తపు షాట్ కు బ్రాహ్మణి క్లాప్ కొట్టారు. అందుకు సంబంధించిన పిక్స్, వీడియోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడు అఖండ-2 మేకర్స్ అదిరిపోయే అప్డేట్స్ ఇచ్చారు. సినిమా షూటింగ్ ప్రారంభమైనట్లు తెలిపారు. రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. అదే సమయంలో పోస్టర్ తోపాటు రిలీజ్ డేట్ ప్రోమో పేరుతో గ్లింప్స్ ను బుధవారం విడుదల చేశారు. వచ్చే ఏడాది 2025 దసరా సందర్భంగా సెప్టెంబర్ 25న సినిమా రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. పోస్టర్ లో త్రిశూలం పట్టుకున్న బాలయ్య చేతిని చూపించారు. నటసింహం చేయి.. రుద్రాక్ష మాలలతో నిండిపోయింది. ఇక ప్రోమోలో బాలయ్య సినిమా లాంఛ్ సమయంలో చెప్పిన డైలాగ్ ను చూపించారు మేకర్స్. "ఈ నేల అసురుడిది కాదు.. ఈశ్వరుడిది.. పరమేశ్వరుడిది కాదని తాకితే జరిగేది తాండవం.. అఖండ తాండవం.." అంటూ బాలయ్య చెబుతుండగా పవర్ ఫుల్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ను ప్లే చేశారు. శివుడి తాండవం చేస్తున్నట్లు విజువల్స్ ను గ్రాఫిక్స్ రూపంలో చూపించారు. ప్రస్తుతం ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే అఖండ 2 షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో నేడు ప్రారంభమైంది. బాలకృష్ణతో కూడిన గ్రిప్పింగ్ ఫైట్ సీక్వెన్స్ తో షూట్ ను ప్రారంభించారు బోయపాటి. యాక్షన్ సీక్వెన్స్ ను రామ్- లక్ష్మణ్ పర్యవేక్షిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్ లో రూపొందుతున్న అఖండ 2.. భక్తితో యాక్షన్ ను మిళితం చేస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ఇక సినిమా విషయానికి వస్తే.. బాలయ్య కుమార్తె తేజస్విని సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది.




# జాతిరత్నాలు దర్శకుడితో విష్వక్సేన్ 'ఫంకీ' చిత్రం ప్రారంభం




'జాతిరత్నాలు' వంటి హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో దర్శకుడిగా అందరి ప్రశంసలు అందుకున్న అనుదీప్ తన తాజా చిత్రానికి శ్రీకారం చుట్టాడు. ఇప్పటి వరకు మాస్ సినిమాలు చేస్తూ వచ్చిన హీరో విష్వక్సేన్ కథానాయకుడిగా అనుదీప్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ తాజా చిత్రం పూజా కార్యక్రమాలు బుధవారం నాడు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ సంస్థలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఫంకీ' అనే గమ్మత్తైన టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి నాగవంశీ క్లాప్ నివ్వగా, కళ్యాణ్ శంకర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత నాగవంశీ బౌండెడ్ స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. ఈ చిత్రం ప్రారంభం సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ కూడా అందర్నీ ఆకట్టుకుంటోంది. 'ఫంకీ' టైటిల్‌తో పాటు ఈ సినిమా జానర్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని తెలిసేటట్లుగా పోస్టర్ డిజైన్ చేసిన విధానం బాగుంది. పూర్తి వినోదాత్మక కుటుంబ కథా చిత్రంగా రూపొందనున్న ఈ చిత్రంలో విష్వక్సేన్ పాత్ర మునుపెన్నడు చూడని విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. 2025 జనవరి నుంచి రెగ్యులర్‌ను షూటింగ్‌ను ప్రారంభిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: సురేష్ సారంగం

# ప్రధానితో స్టార్ల భేటీ



నిరంతర ప్రజాకార్యక్రమాలు, పార్టీ కార్యకలాపాలతో తలమునకలుగా ఉండే రాజకీయ నాయకులు సినీతారల కోసం సమయం కేటాయించడం చాలా అరుదైన విషయం. సాక్షాత్తూ దేశ ప్రధాని ఇప్పుడు సినిమా స్టార్లతో సమావేశం కోసం సమయం కేటాయించారు. అయితే ఈ సమావేశానికి అంతటి ప్రాధాన్యత ఉందా? ఈ మంగళవారం నాడు కపూర్ కుటుంబ సభ్యులు - ఖాన్‌లు.. ఇతర బాలీవుడ్ తారలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రత్యేక సమావేశం కోసం న్యూఢిల్లీకి వెళ్లారు. రాజ్ కపూర్ 100వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మోదీతో చర్చించేందుకు వీరంతా వెళ్లారని సమాచారం. దేశంలోని పలు మెట్రో నగరాల్లో కపూర్ చలనచిత్రోత్సవం జరగడానికి ముందు మోదీతో గౌరవ సమావేశమిదని తెలిసింది. భారతీయ సినీరంగంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా రాజ్ కుమార్ పేరు సుస్థిరమైంది. రాజ్ కపూర్ శతదినోత్సవ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని కపూర్ కుటుంబ సభ్యులు ఆహ్వానించారని సమాచారం. భారతదేశపు గొప్ప షోమ్యాన్ రాజ్ కపూర్ 100వ జన్మదిన వేడుకలను జరుపుకోవడం మాకు చాలా గర్వంగా ఉంది. డిసెంబర్ 13-15 వరకు మాతో చేరండి. అతడు నటించిన క్లాసిక్స్ ని 40 నగరాలు సహా మొత్తం 135 చోట్ల ప్రదర్శిస్తున్నామని కరీనా తన ఇన్‌స్టాలో ఇదివరకూ పోస్ట్ చేసారు. RK ఫిల్మ్ ఫెస్టివల్ ఈ వారంలో 34 నగరాల్లోని 101 సినిమా థియేటర్లలో జరుగుతుంది. భారీ వేడుకల సందర్భంగా రాజ్ కపూర్ క్లాసిక్ సినిమాలను రీమాస్టరింగ్ చేసి థియేటర్లలో ప్రదర్శిస్తున్నారు. డిసెంబరు 13 నుండి డిసెంబర్ 15 వరకు వివిధ నగరాల్లోని పివిఆర్-ఐనాక్స్ , సినీపోలిస్ సినిమా థియేటర్లలో కపూర్ సినిమాలను ప్రదర్శించనున్నారు. ఈ ఉత్సవంలో 10 రాజ్ కపూర్ చిత్రాలను ప్రదర్శిస్తారు. ఆగ్, బర్సాత్, ఆవారా, శ్రీ 420, జాగ్తే రహెూ, జిస్ దేశ్ మే గంగా బెహ్తీ హై, సంగం, మేరా నామ్ జోకర్, బాబీ , రామ్ తేరీ గంగా మైలీ ప్రధానంగా ప్రదర్శించే చిత్రాలు అని తెలిసింది. ప్రధానిని కలిసిన వారిలో పలువురు బాలీవుడ్ తారలు ఉన్నారు. రణబీర్ కపూర్, అలియా భట్, నీతూ కపూర్, కరిష్మా కపూర్, కరీనా కపూర్ ఖాన్ , సైఫ్ అలీ ఖాన్ సహా కుటుంబంలోని పలువురు సభ్యులు దిల్లీలో ప్రధానిని కలిసారు. ఆదార్ జైన్ అతడి తండ్రి మనోజ్ జైన్, అనిస్సా మల్హోత్రా కూడా మోదీతో సమావేశమయ్యారు.

# రూ.1000 కోట్ల క్లబ్‌లో

## పుష్ప-2 కలెక్షన్ల సునామీ.. సంచలన రికార్డు! అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న సినిమాగా అవతరించే ఛాన్స్



అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్ ప్రధాన తారాగణంతో దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన 'పుష్ప-2: ది రూల్' కలెక్షన్ల సునామీ కొనసాగుతోంది. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా అన్ని వెర్షన్లలోనూ దూసుకెళుతోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్ రాష్ట్రాలలో భారీ వసూళ్లు రాబడుతోంది. ఒరిజినల్ తెలుగు వెర్షన్ కంటే హిందీ వెర్షన్‌లోనే అధిక కలెక్షన్లు వస్తున్నాయని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పుష్ప-2 రికార్డు మైలురాయిని అందుకోబోతోంది. రూ.1000 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టబోతోందని ట్రేడ్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే విడుదలైన వారం రోజుల్లోనే ఈ మైలురాయిని సాధించిన భారతీయ సినిమాగా ఆల్ టైమ్ రికార్డ్ సృష్టించడం ఖాయం. మూవీ కలెక్షన్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'శాక్‌నిల్క్' ప్రకారం పుష్ప-2 మంగళవారం రూ. 52.50 కోట్లు వసూళ్లు చేసింది. హిందీ వెర్షన్‌లో రూ. 38 కోట్లు, తెలుగులో రూ. 11 కోట్లు, తమిళంలో రూ. 2.60 కోట్లు రాబట్టింది. నేడు (బుధవారం) కూడా ఇదే స్థాయిలో రాణిస్తే రికార్డు నెలకొల్పడం ఖాయంగా ఉంది. ఇప్పటికే అత్యంత వేగంగా రూ.900 కోట్ల కలెక్షన్లు రాబట్టిన సినిమాగా పుష్ప-2 నిలిచింది. కేవలం ఐదు రోజుల్లోనే రూ.922 కోట్లు వసూలు చేసిందని 'మైత్రీ మూవీ మేకర్స్' అధికారికంగా ప్రకటించారు.


# రాబిన్ హుడ్ రిలీజ్ కోసం నితిన్ విశ్వ ప్రయత్నం!




టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. ఇప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాబిన్ హుడ్.. త్వరలోనే థియేటర్లలో రిలీజ్ కానుంది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20వ తేదీన సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్.. కొద్ది రోజుల క్రితమే అనౌన్స్ చేశారు. రాబిన్ హుడ్ మూవీలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా యాక్ట్ చేస్తుండగా.. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే వెంకీ, నితిన్ కాంబోలో వచ్చిన భీష్మ సినిమా సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. దీంతో రాబిన్ హుడ్ పై అంతా మంచి అంచనాలు పెట్టుకున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నారు. రీసెంట్ గా ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్.. అడ్వెంచర్ అండ్ హైలీ ఎంటర్టైనింగ్ టీజర్ ను రిలీజ్ చేశారు. సినిమాపై హైప్ క్రియేట్ అయ్యేలా కూడా చేశారు. వన్ మోర్ టైమ్ అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయగా.. మంచి స్పందన వచ్చింది. రెండో పాట అది దా సర్ప్రైజ్ ను నిన్ననే రిలీజ్ అవ్వాల్సి ఉన్నా.. అవ్వలేదు. అయితే కొద్ది గంటలుగా రాబిన్ హుడ్ మూవీ రిలీజ్ వాయిదా పడుతుందని జోరుగా ప్రచారం సాగుతోంది. అందుకే సాంగ్ రిలీజ్ కూడా వాయిదా పడినట్లు వార్తలు వచ్చాయి. కొత్త ఏడాదిలో మూవీ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపించింది. రిపబ్లిక్ డే సీజన్ లో భాగంగా జనవరి 25వ తేదీన రిలీజ్ చేయనున్నారని గుసగుసలు వినిపించాయి. బిజినెస్ కు సంబంధించిన కారణాల వలన నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ మాట్లాడుకుని డేట్ మార్చే ఆలోచనలో ఉన్నట్లు టాక్. ఇక రాబిన్ హుడ్ మూవీని అనుకున్న ప్రకారమే విడుదల చేయాలని హీరో నితిన్ భావిస్తున్నారట. ముందు చెప్పిన తేదీకే సినిమాను ప్రేక్షకుల ముందుకు తేవాలని యోచిస్తున్నట్లు సమాచారం. కావాలంటే నైజాం ఏరియా హక్కులు తానే తీసుకుంటానని నితిన్ పట్టు పడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇక సినిమా విషయానికొస్తే.. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తున్నారు. నట కిరీటి రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. మరి రాబిన్ హుడ్ మూవీ రిలీజ్ విషయంలో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# కీర్తి సురేష్ కూడా రష్మిక రూట్లోనే.

'మహానటి' సినిమాతో ఉత్తమ నటిగా నేషనల్ అవార్డుని కీర్తి సురేష్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాతో మలయాళీ ముద్దుగుమ్మ కీర్తి సురేష్ తెలుగు వారికి ఇష్టమైన కథానాయిక అయిపోయింది. అయితే 2013లోనే కీర్తి హీరోయిన్ గా మాతృభాష మలయాళంలో అరంగేట్రం చేసింది. 2015లో తమిళంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఇక 2016లో 'నేను శైలజ' చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టింది. ఆ మూవీ సూపర్ హిట్ అయ్యింది. తరువాత 'నేను లోకల్' తో మరో సక్సెస్ ని అందుకుంది. మూడో సినిమానే ఏకంగా పవన్ కళ్యాణ్ తో చేసే ఛాన్స్ ని 'అజ్ఞాతవాసి' మూవీతో కీర్తి సురేష్ అందుకుంది. అయితే ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. 2018లో వచ్చిన 'మహానటి' మూవీ ఆమెకి ఏకంగా బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డు తెచ్చిపెట్టింది. ఆ సినిమాతో స్టార్ హీరోయిన్ గా కీర్తి సురేష్ మారిపోయింది. తెలుగు, తమిళ్, మళయాళ భాషలలో వరుస సినిమాలు చేస్తూ బిజీ అయిపోయింది. అయితే కీర్తి సురేష్ నటిగా తన పెర్ఫార్మెన్స్ తో అందరికి చేరువ అయిన కమర్షియల్ హీరోయిన్ అనే ముద్ర వేసుకోలేకపోయింది.'పుష్ప 2' మూవీతో ఇప్పుడు మరో సూపర్ సక్సెస్ ని అందుకోబోతోంది. నెక్స్ట్ హిందీలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ బయోపిక్ తో వస్తోన్న ఛావా మూవీతో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. విక్కీ కౌశల్ ఈ మూవీలో టైటిల్ రోల్ పోషించారు. దీంతో పాటు మరో హిందీ సినిమాలో ఛాన్స్ అందుకుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613